BREAKING EDITION
బ్రేకింగ్ ఎడిషన్


Follow: @ANNTELUGU
మహా పత్రిక
మంగళవారం, హైదరాబాద్ 22-04-2025
WWW.EPAPER.MAHAADAILY.COM
ANN తెలుగు



# అమిత్ షాతో సీఎం చంద్రబాబు భేటీ

**రాష్ట్రానికి సంబంధించిన కీలక అభివృద్ధి అంశాలపై చర్చలు**
**పీయూష్ గోయల్ సహా పలువురు కేంద్రమంత్రులతో వరుస భేటీలు**

**న్యూఢిల్లీ:** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఢిల్లీ లో పలువురు కేంద్ర మంత్రులను కలుస్తూ బిజీ బిజీగా ఉన్నారు. మంగళవారం ఉదయం కేంద్ర హోంమంత్రి అమిత్ షాతో సీఎం చంద్రబాబు నాయుడు భేటీ అయ్యారు. రాష్ట్రానికి సంబంధించిన పలు కీలక అభివృద్ధి అంశాలపై చర్చలు జరిపారు. ప్రధాని మోదీ పర్యటన నేపథ్యంలో పలు అనుమతులపై అంతకు ముందు కేంద్ర జల శక్తి మంత్రి సిఆర్ పాటిల్‌తో చంద్రబాబు భేటీ అయ్యారు. పోలవరం ప్రాజెక్టు, నిధులు ఇతర అంశాలపై సుదీర్ఘంగా ఆయనతో చర్చించారు. సిఆర్ పాటిల్‌తో భేటీ అనంతరం కేంద్ర న్యాయశాఖ సహాయ మంత్రి అర్జున్ రామ్ మెగావాల్‌తో సీఎం చంద్రబాబు నాయుడు సమావేశమయ్యారు. ఈ భేటీలో బాబుతో పాటు కేంద్ర మంత్రులు రామ్మోహన్ నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, ఏపీ ఎంపీలు పాల్గొన్నారు. తర్వాత కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి పీయూష్ గోయల్‌తో చంద్రబాబు భేటి అయ్యారు. ఏపీ రాష్ట్రానికి సంబంధించిన పలు అంశాలపై ఆయనతో చర్చలు జరిపారు. దాదాపు గంటపాటు పీయూష్ గోయల్‌తో చంద్రబాబు చర్చలు జరిపారు.




# యూపీఎస్సీ సివిల్స్ తుది ఫలితాలు విడుదల

**టాప్-10 ర్యాంకర్లు వీరే..**

**ఢిల్లీ :** అఖిల భారత సర్వీసుల్లో నియామకాల కోసం యూపీఎస్సీ నిర్వహించిన సివిల్స్ 2024 తుది ఫలితాలువచ్చేశాయి. ఫలితాలను యూపీఎస్సీ మధ్యాహ్నం విడుదల చేసింది. ఈ ఫలితాల్లో తెలుగు రాష్ట్రాలకు చెందిన పలువురు విద్యార్థులు సత్తా చాటారు.

**టాప్ 10 ర్యాంకర్లు వీరే..**

శక్తి దుబే తొలి ర్యాంకుతో సత్తా చాటగా.. హర్షిత గోయల్ (2), అర్చిత్ పరాగ్ (3), షా మార్గి చిరాగ్(4), ఆకాశ్ గార్గ్ (5), కోమల్ పునియా(6), ఆయుషీ బన్సల్(7), రాజ్‌కృష్ణ ఝూ(8), ఆదిత్య విక్రమ్ అగర్వాల్ (9), మయాంక్ త్రిపాఠి(10) ర్యాంకుల్లో మెరిశారు.

**సివిల్స్‌లో మెరిసిన తెలుగు తేజాలు వీళ్లే..**

సివిల్స్ ఫలితాల్లో తెలుగు రాష్ట్రాల నుంచి సత్తా చాటిన విద్యార్థుల్లో ఇ.సాయి శివాని 11వ ర్యాంకుతో మెరవగా.. బన్నా వెంకటేశ్‌కు 15వ ర్యాంకు, అభిషేక్ శర్మ 38, రావుల జయసింహారెడ్డి 46, శ్రవణ్‌కుమార్ రెడ్డి 62, సాయి చైతన్య జాదవ్ 68, ఎన్ చేతనరెడ్డి 110, చెన్నంరెడ్డి శివగణేష్ రెడ్డి 119, చల్లా పవన్ కల్యాణ్ 146, ఎన్. శ్రీకాంత్ రెడ్డి 151, నెల్లూరు సాయితేజ 154, కొలిపాక శ్రీకృష్ణసాయి 190వ ర్యాంకులతో అదరగొట్టారు. కేంద్ర ప్రభుత్వంలోని వివిధ శాఖల్లో మొత్తం 1056 ఐఏఎస్, ఐపీఎస్, ఐఎఫ్ఎస్ వంటి పోస్టుల భర్తీకి గతేడాది ఫిబ్రవరిలో నోటిఫికేషన్ ఇచ్చిన విషయం తెలిసిందే.




# థాంక్యూ సీఎం సర్.. లోకేశ్ అన్న

**డీఎస్సీపై చంద్రబాబు, లోకేశ్ చిత్రపటాలకు క్షీరాభిషేకం**

**తిరుపతి:** డీఎస్సీ అభ్యర్థుల ఆరేళ్ల కలను సీఎం నారా చంద్రబాబు నాయుడు, విద్యాశాఖా మంత్రి లోకేశ్ సాకారం చేశారని డిఎస్సీ అభ్యర్థులు, ఆశావహులు ముఖ్యమంత్రి చంద్రబాబు, విద్యామంత్రి లోకేష్ చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. థ్యాంక్యూ సీఎం సర్, లోకేశ్ అన్న' అంటూ డీఎస్సీ అభ్యర్థులు ప్లకార్డులు పట్టుకుని నినాదాలు చేశారు.

# ఉత్తరాంధ్రలో ఉత్తమ మంత్రి

## బాబు విశ్వాసం.. లోకేష్ ప్రోత్సాహం..

## దూసుకెళ్తున్న కొండపల్లి శ్రీనివాస్

**విజయనగరం జిల్లాపై పట్టు.. ప్రజల సమస్యల పరిష్కారమే తొలిమెట్టు**

**రాజకీయ చాణక్యంతో బొత్స ఫ్యామిలీ ఆధిపత్యానికి చెక్**








**విశాఖపట్టణం, మహా:** ఉత్తరాంధ్రలో.. ఉత్తమ మంత్రి ఎవరంటే అందరూ ఠక్కున చెప్పే పేరు కొండపల్లి శ్రీనివాస్. నిజాయితీకి, నిబద్ధతకు ఆయన మారుపేరు. అరంగేట్రంలోనే డబుల్ ధమాకా సాధించాడంటే ఆయన కమిట్ మెంట్.. ఆయనలోని లోతు, ఆయన సామర్థ్యం అర్థమవుతోంది. భవిష్యత్తును అందరి కంటే ముందు ఊహించే దార్శనికుడు, భారతదేశ రాజకీయాల్లోనే అపర చాణక్యుడు, మహానాయకుడు చంద్రబాబే కొండపల్లి శ్రీనివాస్ ను మొదటిసారి గెలవగానే తన మంత్రివర్గంలోకి తీసుకున్నాడంటే ఆయనపై ముఖ్యమంత్రి చంద్రబాబుకు, పార్టీ యువసారథి లోకేష్‌కు ఉన్న నమ్మకం స్పష్టమవుతోంది. రాజకీయాల్లో చాలా మంది మాటలు చెబుతారు. కానీ గజపతినగరం నుండి నాలుగుమాసాల్లోనే బొత్స కుటుంబ కోటను కూల్చి విజయం సాధించి.. పసుపుజెండాను రెపరెపలాడించి లోకేష్ విశ్వాసాన్ని నిలుపుకున్న నాయకుడు కొండపల్లి శ్రీనివాస్. చంద్రబాబు, లోకేష్ ఆషామాషీగా అవకాశాలు ఇవ్వరు. కొండపల్లి శ్రీనివాస్ కమిట్ మెంట్, ఏదైనా బాధ్యత ఇస్తే దానిని విజయవంతం చేసేందుకు ఎందాకైనా ఎంతదూరమైనా , ఎంతకష్టమైనా ప్రయత్నించి ఫలితం చూపడం వల్లే ఆయనకు అవకాశాలు దక్కాయి. ఇక చంద్రబాబు ఏఐ కంటే వేగంగా అంచనా వేసే దార్శనికత కలిగిన లీడర్. అలాంటి లీడర్ ఏడాదిగా పనితీరును పరిశీలించి.. ఉత్తరాంధ్రలోనే నెంబర్ వన్ మినిస్టర్ గా, రాష్ట్రంలో మూడోస్థానంలో ఉన్న మంత్రిగా ర్యాంక్ ఇచ్చాడంటే కొండపల్లి శ్రీనివాస్ పనితీరు అర్థం చేసుకోవొచ్చు. హేమాహేమీలున్న విజయనగరం జిల్లాలో బొత్స కుటుంబ ప్రాభవానికి చెక్ పెట్టి.. ఏడాదిలోనే జిల్లాపై పట్టు బిగించిన కొండపల్లి శ్రీనివాస్ పై ప్రజలు కొండంత అభిమానం పెంచుకున్నారు.

**పైకి సాఫ్ట్.. పనితీరులో డైనమిక్**

కొండపల్లి శ్రీనివాస్ పైకి సాఫ్ట్ గా కనిపిస్తారు. పనితీరుతో, పట్టుదలతో ఫలితాలను సాధిస్తారు. ఆయనకు చినబాబు బాధ్యత అప్పగిస్తే చాలు.. రాత్రి పగలు తేడా ఉండదు. వందశాతం ఫలితాలు చూపిస్తాడు. పని ఎక్కువ చేసి.. ప్రచారం తక్కువ పొందే మంత్రుల్లో కొండపల్లి శ్రీనివాస్ ముందువరుసలో ఉంటారు. అభిమానులు శ్రీనన్న అని ప్రేమగా పిలుచుకుంటారు. రాత్రి పగలు కష్టపడి ఆయనకు అప్పజెప్పిన బాధ్యతలను నూటికి నూరుశాతం నిర్వర్తిస్తూ.. విజయవాడకి ,విజయనగరం కి మధ్య కాళ్లకు చక్రాలు కట్టుకొని పరిగెడుతున్న మంత్రిగా శ్రీనివాస్ కు పేరుంది. ఆయన ఆపితే ఆగే రకం కాదు.. ముందుకు దూసుకుపోయే రకం అని అభిమానులు గర్వంగా కాలరెగరేసి చెబుతుంటారు. పార్టీ సభ్యత్వనమోదులోనూ గజపతినగరం నియోజకవర్గం ఉత్తరాంధ్ర రికార్డు. 70వేల సభ్యత్వాలు పూర్తిచేసి.. బాబు ఆదేశిస్తే చాలు జరిగితీరవల్సిందే అంటూ పలితం చూపడంలో ఆయన దిట్ట విజయనగరం జిల్లా రాజకీయ గమనాన్ని మార్చే దిశగా కొత్త మంత్రి దూసుకెళ్తున్నారు. జిల్లా యంత్రాంగాన్ని సమీక్షలతో, కార్యాచరణతో కట్టుదిట్టంగా కంట్రోల్‌లోకి తీసుకొస్తున్నారు. అధికారుల పనితీరుపై ఎప్పటికప్పుడు సమీక్షలు, స్పష్టమైన టార్గెట్లు, పారదర్శక వ్యవస్థలు ఏర్పాటు చేస్తూ, ప్రజల్లో మద్దతును కూడగట్టుకుంటున్నారు.

## ఇన్నాళ్ళూ ఒక లెక్క.. ఇపుడో లెక్క

చంద్రబాబు ఆదేశాలు, చినబాబు ప్రోత్సాహంతో కొండపల్లి శ్రీనివాస్ విజయనగరంలో జెట్ స్పీడ్ తో దూసుకుపోతున్నాడు. ఒకప్పుడు బొత్స ఫ్యామిలీకి పెట్టనికోటగా ఉన్న విజయనగరం జిల్లాను ఇపుడు పసుపుతోటగా మార్చడంలో కొండపల్లి నిరంతరం పనిచేస్తున్నాడు. కొండపల్లి రాజకీయ చాణక్యంతో బొత్స ఫ్యామిలీ క్రమంగా విజయనగరం వదిలి విశాఖ పై దృష్టి సారించింది. ఇన్నాళ్ళూ ఒక లెక్క.. ఇపుడు మరో లెక్క అంటూ సరికొత్త రాజకీయాలపై జిల్లా రాజకీయనేతలు విశ్లేషించుకుంటున్నారు. ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండడం, డైనమిక్ సీఎం చంద్రబాబు నాయకత్వంలో జరుగుతున్న రాష్ట్ర ప్రగతిని ప్రజల ముందుంచడం, మంచి కూటమి ప్రభుత్వం చేస్తున్న మంచిని ప్రజల్లోకి తీసుకెళ్ళడం లక్ష్యాలుగా కొండపల్లి పనిచేస్తున్నారు. కొత్త తరహా రాజకీయానికి కొండపల్లి కేరాఫ్ గా నిలుస్తున్నారు. ప్రజలు గుండెల్లో పెట్టుకోవాలంటే మంచి చేయాలని, దౌర్జన్యాలు.. బెదిరింపు రాజకీయాలకు కాలం చెల్లిందని చెబుతారు. ప్రజాస్వామ్యంలో ప్రజలే అంతిమ నిర్ణేతలని, బొత్స వెనుకపడేసిన జిల్లాను ముందువరుసలోకి తీసుకెళ్ళే బాధ్యత తాను తీసుకుంటానని చెబుతారు.